నమస్తే తెలంగాణ
Telangana Today

నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 18 డిసెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# విద్యుత్తు వినియోగాన్ని తగ్గించి.. బుల్లెట్ ట్రైన్ వేగాన్ని అధిగమించి..

## చేనేత వస్త్రాలకు హ్యాండ్లూమ్ మార్క్



- తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికులు తయారు చేసిన చీరలు, పంచెలు, లుంగీలు, కండువాలు, దుప్పట్లు, తువాళ్లు, బెడ్‌షీట్లు తదితర వస్త్రాల విశిష్టతను చాటేలా వాటికి హ్యాండ్లూమ్ మార్క్ వేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- స్వచ్ఛమైన చేనేతకు అది ముద్రగా ఉపయోగపడడంతో పాటు దాని ద్వారా వస్త్రం రకం, దాన్ని తయారు చేసిన కార్మికునికి సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు.
- చేనేత అభయహస్తం కింద హ్యాండ్లూమ్ మార్క్ ట్యాగ్‌లను రాష్ట్ర ప్రభుత్వమే పంపిణీ చేయడంతో పాటు వీటిని వాడినందుకు ఆర్థిక సాయం సైతం అందించనుంది.
- రాష్ట్రంలో ప్రస్తుతం 59,425 మంది చేనేత కార్మికులున్నారు. 299 చేనేత సహకార సంఘాల కింద అధిక శాతం పనిచేస్తున్నారు. ప్రస్తుతం వారు ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలను రాష్ట్ర చేనేత సహకార సంఘం (టెస్కో)కి విక్రయిస్తున్నారు. సంఘాల పరిధిలో లేని వారు తమ వస్త్రాలను వ్యాపారులకు, వినియోగదారులకు నేరుగా విక్రయిస్తున్నారు.

**హ్యాండ్లూమ్ మార్క్ ట్యాగ్ వల్ల ఉపయోగం**

- చేనేత రిజర్వేషన్ పరిరక్షణ చట్టం పరిధిలో 11 వస్త్రాలు ఉన్నాయి. వాటిని కార్మికులే తయారు చేయాల్సి ఉన్నా పవర్‌లూమ్ సంస్థలు సైతం తయారు చేస్తున్నాయి.
- నకిలీల సమస్యతో ఈ వస్త్రాల విక్రయాలు తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రసిద్ధ చేనేత రకాల వస్త్రాలను పరిరక్షించడంతో పాటు వాటి విక్రయాలు పెరిగేలా, రూపొందించిన కార్మికులకు ఉపాధి పెంచేందుకు వీలుగా పలు అంశాలను పరిశీలించిన చేనేత శాఖ హ్యాండ్లూమ్ మార్క్ పథకానికి శ్రీకారం చుట్టింది.

## భారత్‌ని కాదని చైనాతో నేపాల్ కీలక ఒప్పందం



- చైనా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ బెల్ట్ వన్ రోడ్డు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) ప్రాజెక్టులో భాగంగా, నేపాల్‌లో భారీ రహదారుల నిర్మాణానికి సంబంధించి కీలక ఒప్పందంపై బుధవారం ఇరు దేశాలు సంతకం చేశాయి. ఈ ఒప్పందం వల్ల నేపాల్‌లో ప్రాజెక్ట్‌లకు నిధులు సమకూర్చడానికి చైనాకు మార్గం సుగమం అవుతుంది.
- ఈ ప్రాజెక్టులో చేరడానికి నేపాల్ 2017లో ప్రాథమికంగా అంగీకరించింది. అయితే, అమలుకు సంబంధించి సరైన విధివిధానాలను రూపొందించకపోవడంతో గత ఏడేళ్లుగా దీనిపై ఎటువంటి పురోగతి లేదు. ఈ అంశంపై తాజాగా ఒప్పందం చేసుకోవడంతో ఆ సమస్య పరిష్కారమైనట్టే.

**ఒన్ బెల్ట్ ఒన్ రోడ్డు ఇనిషియేటివ్**

- ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాల్లోని 68 దేశాలకు దేశాలకు సరుకు రవాణా, అంతర్జాతీయ వాణిజ్యం కోసం 2013 లో చైనా వన్ బెల్ట్ వన్ రోడ్డు (బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్) ప్రాజెక్టును ప్రతిపాదించింది.

**వన్ బెల్ (ఎకనామిక్ బెల్ట్):** సిల్క్ రోడ్ ఎకనామిక్ బెల్ట్ ని సూచిస్తుంది. అంటే, చైనాను సెంట్రల్ ఆసియా, యూరప్, ఇండో-పసిఫిక్ సముద్రతీర దేశాలతో అనుసంధానం చేసి అభివృద్ధి చేయడం దీని ప్రధానోద్దేశం.

**వన్ రోడ్ (మెరిటైమ్ రోడ్డు) :** మారిటైమ్ సిల్క్ రోడ్‌ను సూచిస్తుంది. అంటే, అభివృద్ధి చెందుతున్న ఆగ్నేయాసియా ప్రాంతాన్ని ఓడరేవులు, రైలు మార్గాల ద్వారా చైనా దక్షిణ ప్రావిన్సులకు అనుసంధానించడం. చైనా అనుమానాస్పద ఒప్పందాలు, ఉద్దేశాలతో వోబీఆర్ ప్రాజెక్ట్‌లో చేరడానికి చాలా దేశాలు వెనక్కి తగ్గుతున్నాయి. చైనా అప్పుల ఉచ్చులో కొన్ని దేశాలు చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. రుణాలను ఎరగా వేసి.. తన చెప్పుచేతల్లోకి తెచ్చుకుంటుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇందుకు శ్రీలంక, పాకిస్థాన్‌లే ఓ ఉదాహరణ. చైనా ఓబీఆర్ జాతీయ భద్రతా సమస్యలను విస్మరించి, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించింది. ముందు నుంచి కూడా భారతదేశం వన్ బెల్ట్ వన్ రోడ్డు ఇనిషియేటివ్‌పై అభ్యంతరం తెలుపుతుంది.

## దేశంలో తొలి హైపర్‌లూప్ రైలు

- చెన్నై సమీపంలో ఐఐటీ మద్రాస్, భారతీయ రైల్వే శాఖ కలిసి నిర్మించిన 410 మీటర్ల హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ పూర్తయ్యింది.
- టెస్ట్ ట్రాక్ పూర్తి కావడంతో ఈ సాంకేతికతను పరీక్షించడం కోసం ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.
- దీంతో భారతదేశ రవాణా వ్యవస్థలో సరికొత్త శకం మొదలుకానుంది.
- దీన్ని ఐఐటీ మద్రాస్ ఆవిష్కార్ హైపర్‌లూప్ బృందం, టూటర్ అనే స్టార్టప్ సంస్థ, భారత రైల్వే సంయుక్తంగా నిర్మించాయి.

**ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్ట్**

- హైపర్‌లూప్ పాడ్(రైలు బోగీ లాంటిది)లు మధ్యలో ఎలాంటి స్టాప్‌లు లేకుండా ఆరంభ స్టేషన్ నుంచి గమ్యస్థానానికి ప్రయాణిస్తాయి.
- వీటిని ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్ట్ కోసం వినియోగించనున్నారు.
- దేశంలో ముంబై-పుణె కారిడార్‌లో మొదటి హైపర్‌లూప్ రైలు సేవలను ప్రారంభించాలని భావిస్తున్నారు.
- రోడ్డు ప్రయాణానికి మూడు గంటలు పట్టే ఈ రెండు స్టేషన్ల మధ్య హైపర్‌లూప్‌లో 25 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. ఆ తర్వాత చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-చండీగఢ్ మధ్య కూడా హైపర్‌లూప్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.
- పుణెకు చెందిన క్విన్‌ట్రాన్స్ హైపర్ లూప్ అనే అంకుర సంస్థ కూడా హైపర్ లూప్ కార్గో వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తుంది.




**కరెంట్ అఫైర్స్**

**హైపర్‌లూప్ రైలు**

- ట్యూబ్ వాక్యూమ్ ద్వారా మ్యాగ్నటిక్ టెక్నాలజీ ఆధారంగా నడిచే అత్యంత వేగవంతమైన రైలు ఇది.
- ఈ ట్యూబ్‌లో గంటకు 1,100 నుంచి 1,200 కి.మీ వేగంతో రైలు నడుస్తుంది. వేగం పరంగా ఈ రైలు బుల్లెట్ రైలును అధిగమించనుంది.
- దీంతో విద్యుత్తు వినియోగం కూడా తగ్గుతుంది. తద్వారా కాలుష్యం కూడా తగ్గుతుంది.
- ఒక్కో పాడ్‌లో 24 నుంచి 28 మంది ప్రయాణించవచ్చు. అయస్కాంతాలతో ఒత్తిడి కలిగించి, రాపిడి (ఫ్రిక్షన్) తగ్గించడం ద్వారా అత్యంత వేగంతో ఈ పాడ్‌లు ఒక చోటు నుంచి మరో చోటకు ప్రయాణిస్తాయి.

**అసలేమిటీ హైపర్‌లూప్ టెక్నాలజీ?**

- హైపర్‌లూప్ అనే హైస్పీడ్ రవాణా వ్యవస్థను 2012-13 మధ్యలో మొదటిసారిగా టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ ప్రతిపాదించారు.
- తక్కువ పీడనం ఉండే ట్యూబ్ (భారీ పైప్‌లైన్ లాంటిది) లో చిన్న పాడ్ (రైలు బోగీ లాంటిది)ల ద్వారా ఈ ప్రయాణం కొనసాగుతుంది.
- హైపర్‌లూప్ వ్యవస్థ ప్రయాణ వేగాన్ని గణనీయంగా పెంచడంతో పాటు ఇంధన అవసరాన్ని తగ్గిస్తుంది.

## లద్దాఖ్‌లో 'ఎర్త్ స్టేషన్'

- క్వాంటమ్ ప్రసారాల రంగంలో పరిశోధనలకుగాను గ్రౌండ్ స్టేషన్ ఏర్పాటు కోసం రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ) సైంటిస్టులు అడ్వాన్స్‌డ్ అబ్జర్వేటరీ కేంద్రాలైన లద్దాఖ్‌లోని హన్లే గ్రామంలో ఉన్న ఇండియన్ ఆస్ట్రానామికల్ అబ్జర్వేటరీ (ఐఏవో), రాజస్థాన్‌లోని మౌంట్ అబూ అబ్జర్వేటరీ, నైనిటాల్‌లోని ఆర్యభట్ట ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్ (ఏఆర్ఐఈఎస్)ను పరిశీలించి, ఓపెన్-సోర్స్ డేటాను విశ్లేషించారు.
- క్వాంటమ్ సంకేతాలను అంతరిక్షంలోకి పంపించడానికి లద్దాఖ్‌లోని హన్లే గ్రామంలోని ఇండియన్ ఆస్ట్రానామికల్ అబ్జర్వేటరీ అనువుగా ఉందని, ఇక్కడే ఎర్త్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



**హన్లే గ్రామమే ఎందుకు?**

- 'హన్లే' సముద్ర మట్టానికి అత్యంత ఎత్తులో ఉన్న ఎడారి ప్రాంతం. ఇక్కడ పొడి వాతావరణం ఉంటుంది. నీరు ఆవిరయ్యే రేటు తక్కువ. క్వాంటమ్ టెక్నాలజీపై పరిశోధనలకు ఈ ప్రాంతం చాలా అనువుగా ఉంటుందని గుర్తించారు.
- ప్రభావవంతమైన శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఏర్పాటుకు క్వాంటమ్ సంకేతాలను భూవాతావరణం గుండా ఎలాంటి ఆటంకాలు లేకుండా అంతరిక్షంలోకి పంపించడం అత్యంత కీలకం. అందుకు ఇండియన్ ఆస్ట్రానామికల్ అబ్జర్వేటరీ సరిగ్గా సరిపోతుంది.
- క్వాంటమ్ సిగ్నల్స్‌ను ప్రాథమికంగా క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థల్లో ఉపయోగిస్తారు. ఇందులో అత్యంత సూక్ష్మమైన ఫోటాన్లు, ఎలక్ట్రాన్లు, అణువుల ద్వారా సమాచార మార్పిడి జరుగుతుంది కాబట్టి నాణ్యత అత్యున్నత స్థాయిలో ఉంటుంది.
- భవిష్యత్తులో అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీ ప్రాజెక్టులకు ఇండియా కేంద్రస్థానంగా మారుతుందని, ఇక్కడున్న భౌగోళిక వైవిధ్యమే అందుకు కారణం.
- సంప్రదాయ విధానాల్లో MHz (ఎంహెచ్‌జడ్), GHz (జీహెచ్‌జడ్) ఫ్రీక్వెన్సీల్లో సమాచార మార్పిడి జరుగుతుంది. క్వాంటమ్ కమ్యూనికేషన్లలో మాత్రం THz (టీహెచ్‌జడ్) ఫ్రీక్వెన్సీ ఉపయోగించడం వల్ల డేటా మార్పిడి సామర్థ్యం ఎన్నో రెట్లు పెరుగుతుంది.

## క్యాపిటల్ భవనంలో మహాత్మాగాంధీ ప్రతిమ



- అమెరికాలోని నబ్రాస్కా రాష్ట్ర రాజధాని లింకన్ నగరంలోని క్యాపిటల్ భవనంలో మహాత్మా గాంధీ ప్రతిమను గవర్నర్ జిమ్ పైలెన్ శుక్రవారం ఆవిష్కరించారు.
- 'సియాటెల్ నగరంలోని ఇండియన్ కాన్సులేట్ కాన్సులర్ అధికార పరిధిలో ఉన్న తొమ్మిది రాష్ట్రాల్లో అమెరికాలోని పసిఫిక్ వాయవ్య రాష్ట్రాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనంలో ప్రముఖ భారతీయ నాయకుడికి ఈ గౌరవం దక్కడం ఇదే తొలిసారి.
- గవర్నర్ జిమ్ పైలెన్ నెబ్రాస్కా రాష్ట్రం అంతటా 2024, డిసెంబర్ 6ని మహాత్మా గాంధీకి స్మారక దినోత్సవం (A Day of Remembrance for Mahatma Gandhi) గా ప్రకటించారు.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఖమ్మం జీఎంసీలో...

ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 55
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీఏఎస్ స్పెషలిస్ట్, సీనియర్ రెసిడెంట్
- **విభాగాలు:** అనాటమీ, జనరల్ మెడిసిన్, బయో కెమిస్ట్రీ, ఫార్మకాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 19
- **వెబ్‌సైట్:** https://gmckhammam.org

### స్పోర్ట్స్‌కోటాలో...

ఇండియన్ ఆర్మీలో స్పోర్ట్స్‌కోటాలో కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **పోస్టులు:** హవల్దార్, నాయబ్ సుబేదార్ (స్పోర్ట్స్)-ఇంటేక్ 03/2024
- **క్రీడాంశాలు:** అథ్లెటిక్స్, ఆర్చరీ, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, డైవింగ్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, స్విమ్మింగ్ తదితరాలు
- **అర్హతలు:** పదోతరగతి/ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి. దీనితో పాటు అంతర్జాతీయ జూనియర్ లేదా సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ లేదా ఖేలో ఇండియా గేమ్స్ లేదా యూత్ గేమ్స్ లేదా తత్సమాన గేమ్స్‌లో పాల్గొన్న క్రీడాకారులై ఉండాలి.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 28
- **వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in

### యంగ్ ప్రొఫెషనల్స్...

హైదరాబాద్‌లోని ఐసీఏఆర్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్స్ (I/II)
- **ఎంపిక:** వర్చువల్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** జనవరి 3
- **వెబ్‌సైట్:** www.millets.res.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్ స్పెషల్ ప్రత్యేక పశ్నాపత్రం, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సముద్రపు ఒడ్డులో పెరిగే మొక్కలను ఏమంటారు?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**బయాలజీ బిట్స్**

1. సూర్యరశ్మి విటమిన్ అంటే?
   1. విటమిన్-డి 2.విటమిన్- బి12
   3. విటమిన్-సి 4. విటమిన్-ఎ
2. సిస్టయిటిస్ అనే ఇన్‌ఫెక్షన్ కింది ఏ అవయవానికి సంబంధించింది?
   1. కాలేయం 2. మూత్రపిండాలు
   3. క్లోమం 4. ఊపిరితిత్తులు
3. మానవ శరీరంలో అతి పొడవైన ఎముక ఏది?
   1. తొడ ఎముక 2. హూమర్
   3. వెన్నెముక 4. ముంగాలి ఎముక
4. 'వోలజి' అంటే దేని అధ్యయనానికి సంబంధించిన శాస్త్రం?
   1. సూర్యకిరణాలు 2. పక్షుల గుడ్లు
   3. పూల రేఖలు 4. సముద్ర అలలు
5. ప్రవాళ భిత్తికల సంరక్షణార్థం భారత ప్రభుత్వం దేన్ని మెరైన్ పార్క్‌గా ప్రకటించింది?
   1. గల్ఫ్ ఆఫ్ కచ్
   2. లక్ష దీవులు
   3. గల్ఫ్ ఆఫ్ మన్నార్
   4. అండమాన్ దీవులు
6. డెంగీ వ్యాధిని వ్యాపింపజేసే దోమ పేరు?
   1. ఏడిస్ 2. అనాఫిలస్
   3. క్యూలెక్స్ 4. రోలెక్స్
7. దమనుల్లో పీడనాన్ని కొలిచే సాధనం?
   1. పిక్నో మీటర్ 2. హిప్సో మీటర్
   3. స్ఫిగ్మో మీటర్
   4. స్ఫిగ్మోమానో మీటర్
8. అంటురోగాల అధ్యయన శాస్త్రం ఏది?
   1. ఎపిడమాలజీ 2. ఆంకాలజీ
   3. పాలియాంటాలజీ
   4. పాథాలజీ
9. విటమిన్ 'డి' ఎక్కువగా దేనిలో లభిస్తుంది?
   1. మారేడుకాయ 2. సోలమన్
   3. క్యారెట్ 4. స్కిన్‌లెస్ చికెన్
10. విటి కల్చర్ దేనికి సంబంధించింది?
    1. ద్రాక్ష సారాయి 2. తేనెపట్టు
    3. రబ్బరు తయారు 4. చక్కెర గుజ్జు
11. కింది వాటిలో ఏది పారాసైటిక్ వ్యాధి కాదు?
    1. ఫైలేరియా 2. మలేరియా
    3. ట్యూబర్ కులోసిస్
    4. లీష్మానియాసిస్
12. తాగునీటిలో ఎక్కువ శాతం నైట్రేట్ కలిగి ఉండటం వల్ల?
    1. ఫ్లోరోసిస్ 2. అనీమియా
    3. మిథేమోగ్లాబీనేనియా
    4. రీప్రొడక్టివ్ ప్రొడక్ట్
13. ఎస్ఏఆర్ఎస్ (అతి తీవ్రమైన శ్వాసకోశ సంబంధ వ్యాధి)కి కారణం?
    1. వైరస్ 2. లీష్మానియా
    3. బ్యాక్టీరియా 4. ట్రిపోనోజోమా
14. ఊపిరితిత్తుల్లోని ఉచ్ఛ్వాస ప్రక్రియలో ఏది రక్తంలోకి సరఫరా అవుతుంది?
    1. నత్రజని 2. కార్బన్ డై ఆక్సైడ్
    3. ఆమ్లజని 4. కార్బన్ మోనాక్సైడ్
15. మానవ గుండె కుడి భాగం దేన్ని కలిగి ఉంటుంది?
    1. ఆక్సిజన్ రహిత రక్తం
    2. ఉదజని రహిత రక్తం
    3. ఆక్సిజన్‌తో కూడిన రక్తం
    4. ఉదజనితో కూడిన రక్తం
16. మానవ శరీరంలో ఊపిరితిత్తుల పరిమాణం ఏ విధంగా ఉంటుంది?
    1. కుడి ఊపిరితిత్తి ఎడమదాని కంటే పెద్దదిగా ఉంటుంది
    2. కుడి ఊపిరితిత్తి ఎడమదాని కంటే చిన్నదిగా ఉంటుంది
    3. కుడి, ఎడమ ఊపిరితిత్తులు సమానంగా ఉంటాయి
    4. ఊపిరితిత్తుల పరిమాణం మారుతూ ఉంటుంది. పరిమాణం స్థిరంగా ఉండదు
17. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌లోని జననీ సురక్ష యోజన ముఖ్య ఉద్దేశం?
    1. ఆరోగ్య విద్యను నేర్పించడం
    2. శిశు సంరక్షణ
    3. తల్లుల మరణ శాతాన్ని తగ్గించడం
    4. తల్లులకు టీకాలు వేయించడం
18. భారతదేశ మొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీని ఎవరు సృష్టించారు?
    1. దేవిప్రసాద్ శెట్టి
    2. సుభాష్ ముఖోపాధ్యాయ
    3. ప్రతాప్‌రెడ్డి
    4. నరేష్ ట్రెహన్
19. సబల పథకం ఎవరి సాధికారతకు ఉద్దేశించింది?
    1. కిశోరప్రాయ బాలికలు
    2. అంగవైకల్య బాలికలు
    3. స్వయం సహాయక బృందాల సభ్యులు
    4. బలహీన వర్గాలకు చెందిన బాలికలు
20. 2014లో ఎబోలా వ్యాధి ప్రబలిన ఆఫ్రికా ప్రాంతం ఏది?
    1. ఉత్తర ఆఫ్రికా 2. పశ్చిమ ఆఫ్రికా
    3. దక్షిణ ఆఫ్రికా 4. తూర్పు ఆఫ్రికా
21. ఏ వ్యాధికి బహుళ-ఔషధ చికిత్స (ఎండీటీ) విధానాన్ని ఉపయోగిస్తారు?
    1. కుష్ఠు వ్యాధి 2. మలేరియా
    3. ఫైలేరియాసిస్
    4. జపనీస్ ఎన్ సెఫలైటిస్
22. లిపిడ్స్.. అనేవి?
    1. సహజ కొవ్వులు
    2. జంతువుల్లో ప్రొటీన్లు
    3. మొక్కల్లో కార్బోహైడ్రేట్లు
    4. మొక్కల్లో న్యూక్లిక్ యాసిడ్లు
23. ట్రకోమా వ్యాధి మానవ శరీరంలో ఏ భాగానికి సంభవిస్తుంది?
    1. కన్ను 2. మూత్రపిండం
    3. కాలేయం 4. ఊపిరితిత్తులు
24. దేశంలోని అన్ని పుష్పాల్లో అతిపెద్ద పుష్పంగా ఏ పుష్పాన్ని పరిగణిస్తారు?
    1. రఫ్లేషియా ఆర్నోల్డీ
    2. సుప్రియా హిమాలయనా
    3. మిచేలియా చంపకా
    4. నీలంభో న్యూసిఫెరా
25. కింది వాటిలో పోలియో రావడానికి ఏ ఇన్‌ఫెక్షన్ కారణమవుతుంది?
    1. గ్రామ్ పాసిటివ్ బ్యాక్టీరియా
    2. డీఎన్ఏ వైరస్
    3. ఆర్ఎన్ఏ వైరస్ 4. ఫంగి



**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.1 | 4.2 |
| 5.2 | 6.1 | 7.2 | 8.4 |
| 9.2 | 10.1 | 11.3 | 12.3 |
| 13.1 | 14.3 | 15.1 | 16.2 |
| 17.3 | 18.2 | 19.1 | 20.2 |
| 21.1 | 22.1 | 23.4 | 24.1 |
| 25.3 | | | |

1. మొక్కల్లో అత్యంత క్రియావంతంగా కణ విభజన జరిగే ప్రాంతం?
   1. కాండం 2. పత్రాలు
   3. వేర్లు 4. ఫలాలు
2. టమాటో రంగుకు కారణం?
   1. కెరోటినాయిడ్స్ 2. ఫ్లావనాయిడ్స్
   3. విటమిన్స్ 4. ఖనిజ లవణాలు
3. 'ట్రాకోమా' వ్యాధి ఏ భాగానికి కలుగుతుంది?
   1. హృదయం 2. మెదడు
   3. ఊపిరితిత్తులు 4. కళ్లు
4. జాతీయ సైన్స్ దినోత్సవం?
   1. ఫిబ్రవరి -28 2. జూలై 22
   3. జూన్ 5 4. అక్టోబర్ 28
5. థయమిన్ లోపం?
   1. ఎనీమియా 2. బెరి-బెరి
   3. స్కర్వీ 4. రేచీకటి
6. కిరణజన్య సంయోగక్రియకు అవసరమైనది?
   1. $0^2$ 2. Co 3. $co^2$ 4. $N^2$
7. తిమింగళం ఏ సమూహపు జీవి?
   1. క్షీరదాలు 2. సరీసృపాలు
   3. చేపలు 4. ఉభయచరాలు
8. ICRISAT గల ప్రదేశం?
   1. మనీలా 2. కొలంబో
   3. ముంబయి 4. హైదరాబాద్
9. పాలలోని నీటి శాతాన్ని కొలిచేది?
   1. లాక్టోమీటర్ 2. హైడ్రోమీటర్
   3. హైగ్రోమీటర్ 4. పిక్నోమీటర్
10. డయాలసిస్ ప్రక్రియలో రక్తమార్పిడి కోసం ఉపయోగించే నాళాలు ఏ పదార్థాలచే నిర్మితమవుతాయి?
    1. పాలీఇథిలిన్ 2. పాలీసిలికాన్
    3. పాలీవినైల్ 4. సెల్లోఫేన్
11. 'గ్రీన్ హౌస్' అమలు దేనితో వ్యవహరిస్తుంది?
    1. కింది వాతావరణాన్ని చల్లబరచడం
    2. ఉపరితల వాతావరణాన్ని వేడెక్కించడం
    3. ఉపరితల వాతావరణాన్ని చల్లబరచడం
    4. కింది వాతావరణాన్ని వేడెక్కించడం
12. పేస్‌మేకర్ దేనికి సంబంధించినది?
    1. గుండె 2. ఊపిరితిత్తులు
    3. కాలేయం 4. మూత్రపిండం
13. మెదడు బరువు?
    1. 1400 గ్రా. 2. 1000 గ్రా.
    3. 1200 గ్రా. 4. 800 గ్రా.
14. శొంఠి కొమ్ము/జింజర్‌లోని ఆర్థికంగా ఉపయోగపడే భాగం?
    1. లశునం 2. ఫలం
    3. కొమ్ము 4. వేరు
15. కాఫీ విత్తనాల్లో తినే భాగంగా దేన్ని ఉపయోగిస్తారు?
    1. టపేటమ్ 2. జాపత్రి
    3. కారంకుల్ 4. పరిచ్ఛదం
16. ల్యూటిన్ అనేది?
    1. నీలి వర్ణ ద్రవ్యం
    2. పసుపు వర్ణ ద్రవ్యం
    3. గోధుమ వర్ణ ద్రవ్యం
    4. నారింజ వర్ణ ద్రవ్యం
17. జీవ సాంకేతిక శాస్త్ర పరిధిలో వాణిజ్య స్థాయిలో మొక్కల నుంచి, సూక్ష్మజీవుల నుంచి ఉత్పత్తి చేసిన ఎంజైమ్?
    1. పపెన్ 2. ట్రిప్సిన్
    3. ప్రోటియేజ్ 4. ఎమైలేజ్
18. సముద్రపు ఒడ్డులో పెరిగే మొక్కలను ఏమంటారు?
    1. ఉప్పునీటి మొక్కలు
    2. నీటి బలవృక్షాలు
    3. ఎడారి మొక్కలు
    4. ఇసుక మొక్కలు
19. జంతువుల ప్రవర్తనను అధ్యయనం చేయడాన్ని ఏమంటారు?
    1. ఎటిమాలజీ 2. ఇథాలజీ
    3. ఎకాలజీ 4. యూఫెనిక్స్
20. కింది వాటిలో ప్రతిదేహాల ఉత్పత్తికి సంబంధించిన విటమిన్?
    1. $B^6$ 2. $B^{12}$ 3. $B^1$ 4. $B^2$
21. సీరలాజికల్ పరీక్షల్లో అత్యంత అమూల్యమైనది ఏ ప్రక్రియలో?
    1. వర్గీకరణలో 2. గుర్తింపులో
    3. వైవిధ్యంలో
    4. ప్రవర్తన నామావళిలో
22. ముత్యాలు దేని నుంచి ఉత్పత్తి అవుతాయి?
    1. అనెలిడ్ 2. ఆర్థ్రోపొడ
    3. ఫొరిఫెరా 4. మొలస్కా
23. జల నిస్సారణ నాలుక వంటి నోటి భాగాలు కనబడేది?
    1. దోమలో 2. బొద్దింకలో
    3. సీతాకోకచిలుకలో 4. ఈగలో
24. మయోపియా దేనికి సంబంధించింది?
    1. గుండె 2. ఊపిరితిత్తులు
    3. కన్నులు 4. చెవులు
25. కోలా రకాలైన సులభ పానీయం దేన్ని కలిగి ఉంటుంది?
    1. ఫాస్పారిక్ ఆమ్లం
    2. ఫార్మిక్ ఆమ్లం
    3. లాక్టిక్ ఆమ్లం
    4. ఎసిటిక్ ఆమ్లం
26. 'ఒరైజా సటైవా' అనేది దేని శాస్త్రీయ నామం?
    1. గోధుమ 2. మొక్కజొన్న
    3. బంగాళదుంప 4. వరి
27. కాఫీలో కలిపే చికోరి పౌడర్ దేని నుంచి గ్రహించబడుతుంది?
    1. వేరు నుంచి 2. కాండం నుంచి
    3. ఆకుల నుంచి 4. విత్తనాల నుంచి
28. ఆక్సిజన్ లేని వర్ణ ద్రవ్యం?
    1. ఫెకోబిలిన్స్ 2. కెరోటిన్
    3. పత్రరహితం 4. జాంతోఫిల్
29. కిరణజన్య సంయోగక్రియ ఏ కాంతిలో ఎక్కువగా జరుగుతుంది?
    1. సూర్యకాంతి 2. పరారుణ కాంతి
    3. నీలి కాంతి 4. అరుణ కాంతి
30. టమాటా ఏ కుటుంబానికి చెందినది?
    1. గ్రామినే 2. సొలనేసి
    3. లెగ్యుమినేసి 4. మాల్‌వేసి
31. తక్కువ ఉష్ణోగ్రత స్థితిని సహించగల జీవిని ఏమంటారు?
    1. స్టెనోథర్మల్ 2. సైక్రోఫైల్స్
    3. యూరిథర్మల్ 4. పాయికిలోథర్మల్
32. భారతదేశం మొదట జన్యుపరంగా తయారు చేసిన టీకా ముందు?
    1. మలేరియా టీకా
    2. ఎఫ్.ఎం.డి.టీకా
    3. హెచ్.బి.వి. టీకా
    4. బి.సి.జి. టీకా
33. కింది వాటిలో ఏ ఎంజైమ్‌లు తక్కువగా జీవకృత్రిమ ప్రతిక్రియలో పాలుపంచుకోవడం?
    1. లయేజ్ 2. లైగేజ్
    3. ట్రాన్స్‌ఫరేసెస్ 4. హైడ్రోలేజ్
34. చేప అంతర చెవి ప్రధాన విధి?
    1. వినికిడి 2. ధ్వని ఉత్పాదన
    3. సమతాస్థితి 4. నీటిలో మార్పులను పసిగట్టడం
35. మైక్రోలైటిక్ రక్తహీనత దేని లోపం వల్ల కలుగుతుంది?
    1. ఫొలాసిన్ 2. బయోటిన్
    3. నియాసిన్ 4. పాంటోథెనిక్ ఆమ్లం
36. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ఎక్కడ ఉంది?
    1. కేరళ 2. గోవా
    3. గుజరాత్ 4. తమిళనాడు
37. గోబర్ గ్యాస్ మండలి ప్రధానమైన ఘటకం?
    1. మీథేన్ 2. ఇథేన్
    3. క్లోరిన్ 4. ప్రొపేన్
38. గ్రీకు భాషలో 'చిరాల్' దీనిలో సూచిస్తుంది?
    1. భుజం 2. పాదం
    3. చెయ్యి 4. కాలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2.1 | 3.4 | 4.1 |
| 5.2 | 6. 3 | 7.1 | 8.4 |
| 9.1 | 10.4 | 11.1 | 12.1 |
| 13.1 | 14.3 | 15.4 | 16.2 |
| 17.3 | 18.1 | 19.2 | 20.1 |
| 21.1 | 22.4 | 23.3 | 24.3 |
| 25.1 | 26.4 | 27.1 | 28.2 |
| 29.4 | 30.2 | 31.1 | 32.3 |
| 33.1 | 34.3 | 35.1 | 36.2 |
| 37.1 | 38.3 | | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..